ముంపు బాధితులకు బియ్యం, నిత్యావసరాల పంపిణీ

నిత్యావసరాలు అందిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి -మామిడికుదురు

ముంపుబాధిత ప్రాంతాలైన పాశర్లపూడి, బొమ్మిడిపాలెం లో గురువారం 25 కేజీల బియ్యం, నిత్యావసరాలను ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ బాధితులకు పంపిణీ చేశారు. భారీ వర్షాల వల్ల ముంపు బారిన పడిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం బియ్యం, కూరగాయలు నిత్యావసరాలు పంచాలని ఆదేశాల మేరకు అందజేశామని ఎంఎల్ఎ వివరించారు. ఇప్పటికే , ఆదుర్రు, లుటుకుర్రు గ్రామాల్లో ముంపు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పాశర్లపూడి సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి నాగరాజు, ఉప సర్పంచ్ తుండూరి శ్రీనివాసరావు, వాసంశెట్టి కుమార్, జాలెం శ్రీనివాసరాజు, మంద గాంధీ, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి' గ్రామసభలు

- వానపల్లిలో పాల్గొనున్న సిఎం చంద్రబాబు
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- కాంపోనెంట్ నిధులు 40 శాతం పెంచకుండా చూడాలంటున్న ప్రజా సంఘాలు

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-అమలాపురం

గ్రామాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ చట్టంలో చేపట్టబోయే పనులు గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో నిర్వహించబోయే గ్రామ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొననున్నారు. ఎందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. గురువారం కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పితో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సాగుతున్నాయి.

56 లక్షల పని దినాలకు అనుమతి మంజూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనుల కు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధం 56 లక్షల పని దినాలకు అనుమతినీ అధికారులు మంజూరు చేశారు .జిల్లాలో 1620 ఎకరాల్లో ఉద్యానవన పంటల ప్లాంటేషన్‌కు ఉపాధి హామీ పనుల కింద టార్గెట్ ఇచ్చారని కలెక్టర్ తెలిపారు. గోకులం షెడ్లు గొర్రెల షెల్టర్లు పౌల్ట్రీ షెల్టర్లు కలిపి1075 నిర్మించాలని ఉపాధి హామీ పనుల కింద టార్గెట్ గా నిర్ణయించామని,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించే విధంగా కషి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మెటీరియల్ కాంపోనెంట్ కింద సుమారు రూ.100 కోట్లు వచ్చే అవకాశం ఉందని ఇందులో మ్యాండేటరీ పనులైనటువంటి ఉద్యానవన పంటల ప్లాంటేషన్, గోకులం షెడ్లు గొర్రెల పౌల్ట్రీ షెల్టర్స్ నిర్మాణం తదితర అంశాలు, గత సంవత్సరం బకాయిలు సిసి రోడ్లు పనులు పోగా సుమారు గా రూ.50 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ మిగులుతుందని వీటిలో అన్ని శాఖల అధికారులు సంబంధిత శాఖలోని పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2.23 లక్షల జాబ్ కార్డులు మంజూరు చేయగా 1.51 లక్షల జాబ్ కార్డులు మాత్రమే యాక్టివ్‌లో ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 92,700 మంది ఉపాధి హామీ కూలీలు ఉపాధి పొందుతున్నారు. వీరిలో అత్యధికంగా 65 శాతం అంటే దాదాపు 60 వేల మంది మహిళా ఉపాధి కార్మికులు ఉండగా మిగిలిన 35 శాతం అనగా 32 వేల మంది పురుషులు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.ఉపాధి హామీ కూలీకు రోజువారి పనికి గాను రూన.291.54 వేతనంగా అందిస్తున్నారు. జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు వేతనాల కింద రూ.11,967.54 లక్షలను ఖర్చు చేస్తున్నారని 2024 ఆగస్టు 13 వరకు ఉపాధి హామీ బకాయి వేతనాలను చెల్లించామని జిల్లాడ్వామా పీడీ మధుసూదన్ రావు గురువారం తెలిపారు.

'ఉపాధి'లో మరిన్ని పనులు చేర్చాలి

గతంలోలా మట్టి పని జంగిల్ క్లియ రెన్స్ గుర్రపుడెక్క తొలగించడం తదితర పనులను ఉపాధిహామీ చట్టంలో చేర్చాలి. ఇలా చేస్తే మరి కొన్ని పనులు ఉపాధి హామీ చట్టంలో దొరుకు తాయి.అలాగే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్ల నిధులు మంజూరు చేయాలి. మేట్లకు పారితోషకాన్ని రూ.10లకు పెం చాలని కూలీ రూ.600 ఇవ్వాలని 200 వందల రోజులు పనిదినాలు కల్పించాలి. నెల రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం ఫలితంగా 'ఉపాధి' బకాయిలు కొంతమేర చెల్లించారని, నేటికీ జిల్లాలోమరో రూ.20 కోట్లపైబడి బకాయిలు చెల్లించాలి.

- కారెం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు

సిఎం పర్యటనను జయప్రదం చేయాలి

- ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష
- నేడు 'వానపల్లి'లో నిర్వహించే గ్రామసభలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈనెల 23న శుక్రవారం కొత్తపేట మండలం వానపల్లి లో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద గ్రామాల్లో అమలు చేసే ఉపాధి హామీ పనులను రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23న గ్రామసభలు నిర్వహించి నిర్ణయించనున్నారని అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా సిఎం కొత్తపేట మండలం వానపల్లి లో జరిగే గ్రామసభలో పాల్గొనడానికి జిల్లాకు వస్తున్నా రన్నారు. గ్రామంలోని పళ్ళాలమ్మ అమ్మవారి గుడి దగ్గర ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో సభా వేదిక ఏర్పాట్లు కొత్తపేట ఆర్‌డిఒ పర్యవేక్షించాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం నిర్వహించడం, గ్రామసభను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించేలా జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కార్యక్రమంలో అందరికీ తాగునీరు అందేలా చూడాలన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు అవసరమైన చోట జనరేటర్లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసుకోవాలనన్నారు.హెలిపాడ్ ఏర్పాటు, గ్రీన్ రూమ్, వివిఐపిల సీటింగ్ ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు,అ మలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షించాలన్నారు. సభా ప్రాంగణంలో అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణానికి చేరుకునే వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకి మీడియా పాసులు, సిబ్బందికి డ్యూటీ పాసులను కొత్తపేట ఆర్‌డిఒ ఏర్పాటు చేయాలన్నారు. సౌండ్ సిస్టమ్, ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాట్లు, మీడియా కోఆర్డినేషన్, కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ చేయడం తదితర అంశాలను జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంక టేశ్వర్లు, అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవర్ధన్‌రెడ్డి, కొత్తపేట ఆర్‌డిఒ సత్య నారాయణ, డ్వామా పీడీ మధుసూదన్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

కొత్తపేట: జిల్లాకు విచ్చేస్తున్న సిఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం వానపల్లిలో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఐ.జి అశోక్ కుమార్, ఎంపీ హరీష్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దగ్గర ఉండి పర్యవేక్షించారు.కార్యక్రమంలో, ఎస్పి బి.కష్ణారావు మరియు ఉన్నత అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 36 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

ప్రముఖ ప్రవేట్ కంపెనీలలో పనిచేసేందుకు గురువారం అమలాపురం జిల్లా ఉపాధి కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ క్వాస్ కార్పొరేషన్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, అమరరాజా గ్రూప్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధి అధికారిణి యి.వసంతలక్ష్మి యువత ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉద్యోగం చేసుకుంటూ మీరు స్కిల్స్‌ని మెరుగు పరచుకొని మంచి ఉద్యోగంలో చేరి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. అలాగే ఎంప్లాయిమెంట్ ఇప్పుడు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. నిరుద్యోగ యువత కోసం జిల్లా ఉపాధి కార్యాలయం ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. 68 యువత హాజరు కాగా 36 మంది సెలెక్ట్ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజకుమార్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఎంపికైన నిరుద్యోగ యువత

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

మీకు తెలుసా" అనే వినాదంతో ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి రామచంద్రపురం ఐసిటిసి, జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మోడరన్ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ శిరీష మాట్లాడుతూ హెచ్ఐవి ఎన్ని విధాలుగా వస్తుంది, నివారణ చర్యలు వివరించారు. హెచ్ఐవి వ్యాధితో జీవిస్తున్న వారికి ఏ విధంగా చికిత్స అందించాలి అనే వివరాలు తెలిపారు. కౌన్సిలర్ నాగన్న మాట్లాడుతూ లైంగిక వ్యాధులు లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-రాజోలు

ప్రజా ప్రతినిధులు, అధికారులు మండలంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం రాజోలు ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కేతా శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులను అడిగి తె లుసు కున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలన్నారు. తాగునీరు సక్రమం గా అందించాలన్నారు. ఇకపై నిధుల కోసం తాను చూసుకుంటానని అభివ ద్ధిపై అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టిసారించాలన్నారు. పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, ఎంపిడిఒ ఎన్.బాలాజీ, జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ రాజేష్ కుమార్, వైస్ ఎంపిపిలు ఇంటిపల్లి ఆనందరాజు, పొలమూరి శ్యాంబాబు, ఇఒపిఆర్‌డి జి.భీమారావు పలువురు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నిందితులను కఠినంగా శిక్షించాలి

- కోల్‌కతా ఘటనపై నిరసన
- దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియూ డిమాండ్

అమలాపురం సెంటర్లో సిఐటియు, ప్రజాసంఘాల నాయకుల నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

కోల్‌కతా వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం గడియారస్తంభం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులను, నిందితులను కాపాడాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, నూకల బలరాం, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు బండి వెంకట లక్ష్మి, ఆశ జిల్లా అధ్యక్షురాలు ఎస్తేర్‌రాణి, సిఐటియు ఉపాధ్యక్షులు బాస్కరావులు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నల్లో స్పష్టమైందని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పై అల్లరి మూక దాడిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెదలలో విష పూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకత్యంగా మారతాయన్నారు. అత్యాచార రహిత భారత దేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భావజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారెం వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకులు వరలక్ష్మి, డాక్టర్ మానస పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అంగన్‌వాడీ నాయకులు విజయ, పార్వతి, రత్నకుమారి, దైవకృప, ఆశా నాయకులు ఈశ్వరి అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెంలో ర్యాలీ

ప్రజాశక్తి-రావులపాలెం

కోల్‌కతాలో వైద్య విద్యార్థిని అత్యాచార, హత్య సంఘటనను నిరసిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. రావులపాలెం కళావెంకట్రావు జంక్షన్ వద్ద గురువారం విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు, మానవతా వాదుల ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలియజేసారు. మహిళా విద్యార్థులు , ఉమెన్ యాక్టివిటీస్ లు మాట్లాడుతూ దేశంలో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వాలు కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పారా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, పాదర్ థామస్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాస్, ఉమెన్ యాక్టివిటీస్ పోతుమూడి శేషారత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.అరుణ్ కుమార్, యువరాజ్ శాఖ రాజారావు, సిస్టర్ సంగీత, కోనాల రాజ్ కుమార్, వడ్లమూడి రామారావు, జోషి బెన్, ప్రజా సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థి, ప్రజా సంఘాలు, మానవతావాదులు

నేడు వివేకానంద స్కూల్ నూతన భవనానికి శంకుస్థాపన

ముఖ్యఅతిథిలుగా పాల్గొనున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో రత్నంపేటలో నడుపుతున్న శ్రీ వివేకానంద స్కూల్ నూతన భవన నిర్మాణం చేపట్టనుంది. ఈనెల 23 శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, రామచంద్రపురం మున్సిపల్ ఛైర్మన్ గాథం శెట్టి శ్రీదేవి, శ్రీధర్ హాజరవుతారని ఛైర్మన్ సిహెచ్.వెంకటేశ్వరరావు, బి.సరోజినీ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బి.సరోజిని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలుషా, డీన్ వికాసాలు మాట్లాడుతూ తమ విద్యాసంస్థ లో అధునాతనమైన ఇంట్రాక్టు లెర్నింగ్, ఐఐటి, జెఇఇ, నీట్ ఫౌండేషన్ కోర్సులు, ఒలింపియాడ్ కోర్సులు, రోబోటిక్ ల్యాబ్స్, మేథ్స్ ల్యాబ్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, మెడిటేషన్ యోగ, వంటి అనేక విలువలతో కూడిన విద్యను అందజేస్తామన్నారు. శ్రీ సిటీలో జరిగే ఈ కార్యక్రమానికి శ్రేయోభిలాషులు, వివిధ కాలేజీల కరస్పాండెంట్లు, అభిమానులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.



స్కూల్ కరస్పాండెంట్ సరోజిని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలుషా

ఎరువుల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

వరితో విత్తనోత్పత్తి మెళకువలు, ఖరీఫ్‌లో ఎరువుల వాడకం, పురుగు నివారణపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వనరుల సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్, ఏరువాక కేంద్రం అమలాపురం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిషోర్ వివరించారు. ఇరుసుమండ రైతు సేవా కేంద్రంలో గురువారం జరిగిన గ్రామస్థాయి రైతు విత్తనోత్పత్తి సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించారు. అనంతరం ఇరుసుమండ, పుల్లేటికుర్రు రైతు క్షేత్రాలను పరిశీలించి వరి పిలకలేసే దశలో కాండం తొలచు పురుగు, ఆకునల్లి తదితర పురుగుల నివారణకు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి సిహెచ్‌డి.విజయ్ కుమార్ విఎఎలు, పకతి వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

'కిల్కారీ' మొబైల్ సర్వీస్‌పై శిక్షణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో రీజనల్ అధికారి ఆర్.మోహనరావు అంగర, అచ్యుతాపురం, వాకతిప్ప పిహెచ్‌సి కేంద్రాల ఆశాలు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, సూపర్‌వైజర్లకు కిల్కారీ మొబైల్స్ సర్వీస్ పై ఓరిమెంటేషన్ శిక్షణ గురువారం నిర్వహించారు. మోహనరావు మాట్లాడుతూ గర్భిణులు కిల్కారీ కాల్స్ వినడం వల్ల మాత, శిశు మరణాలు తగ్గించే అవకాశం ఉంటుందని ఇందువల్ల అందరూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసరు రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ ఆశా కార్యక్త ఈ శిక్షణ పూర్తి చేసుకుని ప్రజలకు ఆరోగ్య అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇఒ బిషప్, హెచ్ఇ బి.రామరావు, ఎంపిహెచ్ ఎస్.కామేశ్వరరావు, మూడు పిహెచ్‌సి ల హెల్త్ విజిటర్స్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న రీజనల్ అధికారి మోహన రావు

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లిలో గురువారం మండల చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ ఆనందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం చిరంజీవి యువత నిర్వహించిన మెగా బ్లడ్ బ్యాంకు ను వారు ప్రారంభించి చిరంజీవి యువతను అభినందిం చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జొన్నాడ శ్రీదుర్గ, నల్లా బాబండి, చిక్కం పెదబాబు, మాజీ జెడ్‌పిటిసి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు అరిగెల నానాజీ,మాజీ సర్పంచ్ గుత్తాల సుభాష్ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. చిరంజీవి యువతకు చెందిన పోలిశెట్టి కన్నా,సత్తి చిన్న,నిమ్మకాయల రాజేష్,చీకట్ల శ్రీను,మద్దింశెట్టి ప్రసాద్ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు.

బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు,ఎంపీ హరీష్

జాతీయ అంతరిక్ష దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష , యంగ్ మైండ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా జిల్లా స్థాయిలో జరిగే అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. జెడ్‌పి ఉన్నత పాఠశాల వన్నే చింతలపూడి గ్రామంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి అంతరిక్ష దినోత్సవ ఆవశ్యకతను ప్రజలందరికీ అర్థమయ్యేలా తెలియజేయ డానికి జాతీయ అంతరిక్ష దినోత్సవ ప్రచార చిత్రాన్ని ద్రాక్షారామ గ్రామస్తుల మధ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మ ణ్యం, యంగ్ మైండ్స్ అధ్యక్షులు వాకాడ చిన్న, సభ్యులు ప్రదీప్ కుమార్, బండి నూకరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్న సమారాధనలో పాల్గొన్న యాత్రికులు

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన అన్నసమారాధన

ప్రజాశక్తి-ఆలమూరు

చొప్పెల్ల ప్రధాన కాలువ ఒడ్డున నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, అన్నసమారాధన గురువారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రముఖులు, యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నసమారాధనలో పాల్గొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఆలమూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు.

రామచంద్రన్‌ను సత్కరిస్తున్న జివి.రావు

ఎన్‌యు డిస్టెన్స్ కో ఆర్డినేటర్‌ను కలిసిన జివి.రావు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో - ఆర్డినేటర్‌గా నూతనంగా పదవీ భాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డి.రామచంద్రన్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జివి.రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ రామచంద్రన్ నేతత్వంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ విభాగం మరింత పురోభివద్ధి సాధించాలని ఆకాంక్షిం చారు. ప్రొఫెసర్ డి.రామచంద్రన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న మోడరన్ విద్యా సంస్థల అధినేత జివి.రావును అభినం దిం చారు. అనంతరం ప్రొఫెసర్‌నులయన్ జివి.రావు సత్కరించారు.

నగర పంచాయతీ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా ముమ్మడివరం నగర పంచాయతీ కమిషనర్ గా పనిచేస్తున్న టి వెంకటరామిరెడ్డి గురువారం బదిలీ అయ్యారు. ఆయనను ఆళ్లగడ్డ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ముమ్మిడివరం కమిషనర్ గా ఇంకా ఎవరిని నియమించలేదు.

నేరాలు ఘోరాలు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ముగ్గుళ్ళ ఇసుక ర్యాంపులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీతానగరం ఎస్ఐ ఫణి మోహన్ పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులు ఆళ్ళ శివ, కోలా మురళీలపై చర్యల నిమిత్తం దర్యాప్తు చేస్తున్నారు.

సర్పంచ్ దాడిపై బాధితుని ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

వాట్సాప్ గ్రూపు నుంచి డిలీట్ చేసిన కారణంగా సర్పంచ్ దాడి చేసినట్టు బాధితుడు సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన చుండ్రు సత్యప్రసాద్ పురుగుల మందుల వ్యాపారి. తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు. వాట్సాప్‌లో తెలుగుదేశం సీతానగరం మండలం గ్రూపును నిర్వహిస్తున్నారు. గ్రూపులో సభ్యునిగా ఉన్న సింగవరం గ్రామానికి చెందిన సర్పంచ్ సంగన పోసియ్య ఆగస్టు 20న రాజానగరం మాజీ ఎంఎల్ఎ పెందుర్తి వెంకటేష్ కుమారుడు అభిరామ్‌ను కించపరుస్తూ ఒక పోస్టు పెట్టారు. వాటిని తొలగించి గ్రూపు నుంచి తొలగించారు. దీంతో పోసియ్య మంగళవారం రాత్రి 9 గంటలు సమయంలో దౌర్జన్యానికి పాల్పడినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - కరప

మండలం వాకాడ గ్రామం మెయిన్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎస్ఐ టి.రామకృష్ణ మీడియాకు వివరించారు. పెదకొత్తూరు గ్రామానికి చెందిన దాసరి చిన్నబాబు(30) ఉప్పాడ గ్రామంలో బుల్డోజర్‌పై పని చేసేందుకు ఈనెల 19వ తేదీన వెళ్లాడు. 21వ తేదీన పని ముగించుకుని తిరిగి వస్తూ వాకాడ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అతడు మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - కరప

నడకుదురు గ్రామానికి చెందిన విద్యార్థిని పడాల సుష్మ శ్రీదేవి (19) గడ్డి మందు తాగి మృతి చెందింది. ఆమె తల్లి పడాల ఆదిలక్ష్మి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకార కోరంగి కెజిపిటిలో డి ఫార్మసీ చదువుతోంది. చదువులో వెనకబడిందని తల్లి మందలించడంతో 20వ తేదీన ఉదయం 7 గంటల సమయంలో గడ్డి మందు తాగేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. నాటి నుంచి చికిత్స పొందుతోంది. అయితే బుధవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

నలుగురికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి - గండేపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురుకి జరిమాన, ఇద్దరికి జైలు శిక్ష పడింది. గురువారం ఎస్ఐ శివనాగు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారిపై నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఆరుగురిని పెద్దాపురం కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. వీరిలో నలుగురికి రూ.10 వేలు చొప్పున, ఇద్దరికి మూడు రోజుల చొప్పున జైలు శిక్షను న్యాయమూర్తి విధించారని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల పంచాయతీ పరిధి జాతీయ రహదారిపై గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పటవల పంచాయతీ రాఘవేంద్రపురం మహాలక్ష్మి లేఔట్ సమీపంలో జగన్నాథగిరికి చెందిన జగ్గపు మణికంఠ (31) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అలాగే పటవల పైడా కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందాడు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఫణి మోహన్ తెలిపారు. రఘుదేవపురంలో అంచూరి వెంకటేశ్వరరావును అరెస్టు చేసి అతడి వద్ద 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం తరలించామన్నారు.

మామిడికుదురు ఎంపిడిఒగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు ఎంపిడిఒగా కుసుమ వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆయన బదిలీపై విశాఖ జిల్లా వెళ్లారు. ఎన్నికల అనంతరం గతంలో పనిచేసిన మండలాల్లో తిరిగి ఎంపిడిఒలకు పోస్టింగులు ఇస్తూ సిఇఒ శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ముందు పనిచేసిన వెంకటేశ్వరరావు తిరిగి మామిడికుదురు ఎంపిడిఒగా నియమితులయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం టౌన్, పేరూరు కామనగరువు పరిధిలో గల 33కెవి/11కెవి పవర్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రీ కటింగ్, విద్యుత్, లైన్ల పునరుద్ధరణ, మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మొక్కలను నాటుతున్న ఉమర్ అలీషా

ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటాలని విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. గురువారం స్థానిక ఆర్ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ కేశవరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఒక్కొక్క మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలు ఉమర్ అలీషా రూరల్ డవలంప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా అందచేస్తామని చెప్పారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.సుందరయ్య, డాక్టర్ కె.శారద, డాక్టర్ ఎం.రామారావు, ఉదయభాస్కర్, లైబ్రేరియన్ ఎండి హుస్సేన్, ఎన్ఎస్ఎస్ పిఒలు డివి.కాశీవిశ్వనాథం, వి.బుల్లిప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎవివి. సత్యనారాయణ, రేఖా ప్రకాశ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రైతులకు పశు మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

శాంతివర్ధన స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ పీడీ జ్యోతిర్మయి, పశు సంవర్ధక శాఖ ఎడి తుమ్మల రామస్వామి సూచించారు. గురువారం మండలంలోని కాండ్రకోట పశు వైద్యశాలలో శాంతివర్ధన సంస్థ, ఆత్మ, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శాంతివర్ధన సంస్థ సిఇఒ రఘువీర్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో వారు మాట్లాడుతూ శాంతి వర్ధన సంస్థ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. రైతులు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పశువులకు అవసరమైన మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రకోట, ఆర్‌బి.పట్నం, కిర్లంపూడి పశు వైద్యాధికారులు డాక్టర్ తోట నవీన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ వినోద్, శాంతివర్ధన ఎఒ వేణు, దుర్గా వీరబాబు, రాజేంద్ర, సిబ్బంది, పాల్గొన్నారు.

యానాం వార్తలు

చెక్కును అందుకుంటున్న మల్లాడి కృష్ణారావు

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - యానాం

స్థానికవెంకటేశ్వర స్వామి ఆలయ పున్ణ నిర్మాణానికి స్థానిక గాజులవారి వీధికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గుత్తుల వెంకటేశ్వరరావు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1,01116ల విరాళాన్ని అందించారు. ప్రస్తుతం ఆలయ పున్ణనిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ విరాళాన్ని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుకు గురువారం దాత అందజేశారు.

బహుమతులకు 218 మంది అర్హత

ప్రజాశక్తి - యానాం

మత్స్యకార ప్రోత్సాహక బహుమతులకు 218 మంది అర్హత సాధించారని మత్స్యశాఖ ఎడి దడాల గొంతియ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ 60 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం దరఖాస్తు చేసుకున్న 222 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 218 మంది అర్హత సాధించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల పేర్లను యానాం వెబ్‌సైట్లో పెట్టామని, అభ్యంతరాలుంటే ఈ నెల 27 లోగా మత్స్యశాఖకు తెలియజేయాలని కోరారు.

స్పాట్ అడ్మిషన్‌తో ఖాళీల భర్తీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ (ఐటిఐ)లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ ట్రేడ్‌లలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్‌తో భర్తీ చేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 26న ఉదయం 10 గంటలకు హాజరవ్వాలన్నారు.

పంట కాలువను తలపిస్తున్న ప్రధాన రహదారి

ప్రజాశక్తి - కాజులూరు

రోడ్డుపై నిలిచిపోయిన నీటిపైనే వెళ్తున్న ప్రయాణికులు

యానాం-ద్వారంపూడి ప్రధాన రహదారి పంట కాలువను తలపిస్తుంది. గత ప్రభుత్వ పాలనలో రహదారులన్నీ నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనీసం మరమ్మతులు చేపట్టిన పరిస్థితి లేదు. అయితే మూడు నెలల క్రితం తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. అయితే ఇటీవల కురిసన వర్షాలతో ఆ రహదారి తిరిగి పెద్ద పెద్ద గోతులుగా మారిపోయింది. దీంతో ఆ రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురౌతున్నారు. గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికే ఆ రోడ్డు పంట కాలువను తలిపించేలా మారిపోయింది. ఇప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామ సభలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

శుక్రవారం నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఒ స్వప్న తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని ప్రతీ పంచాయతీ కార్యాలయంలోనూ నిర్వహించే గ్రామ సభకు ప్రత్యేక అధికారితోపాటు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. గ్రామాల్లో నెలకున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అర్బన్ గ్రామాలకు విముక్తి కలిగించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అర్బన్ గ్రామ పంచాయతీలకు విముక్తి కల్పించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఓ ప్రకటనలో కోరారు. గత 13 ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా అర్బన్ గ్రామాలు ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్బన్ గ్రామాలను పరిరక్షించేందుకు నగర పాలక సంస్థలో విలీనం చేయడమే ఉత్తమ మార్గమన్నారు.

నేడు 23 గ్రామాల్లో గ్రామసభలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు గ్రామసభలు జరుగుతాయని ఎంపిడిఒ జి.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంపిక చేసే పనులపై గ్రామ సభల్లో చర్చిస్తారన్నారు. ప్రతి గ్రామంలో అత్యవసరమైన పనులను గుర్తించడంతోపాటు, మిగిలిన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేస్తారన్నారు. పనులకు సంబంధించి గ్రామ సభలో ఖర్చుల వివరాలు చదివి వినిపిస్తారన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా శ్రీవిద్య నియామకం

ప్రజాశక్తి - సామర్లకోట

భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎ.శ్రీవిద్య సామర్లకోట మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ కమిషనర్‌గా పనిచేసిన జె.రామారావును తిరిగి గుంటూరు మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ శ్రీవిద్య త్వరలోనే విధుల్లో చేరనున్నారు.

ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామసభలు

ప్రజాశక్తి - కరప

నేడు మండలంలోని పంచాయతీల్లో నిర్వహించే గ్రామ సభల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపు కార్యక్రమాన్ని చేపడతామని ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. సర్పంచుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కావాల్సిన రోడ్లు, తదితర అంశాలపై పనులు గుర్తించడంపై ఇప్పటికే ప్రజలను చైతన్యపరిచేందుకు దండోరా వేయించడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ పనులను చేయించేందుకు ప్రజలకు తెలిసేలా సిబ్బంది 2024-25 సంవత్సరాల పనులను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కరప

కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, డాక్టర్ బోండా సూర్యారావు ఆధ్వర్యంలో గురువారం చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి పద్మభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవిపై అభిమానం చాటుకున్నారు. అనంతరం డాక్టర్ బోండా సూర్యారావు మాట్లాడుతూ పునాదిరాళ్ళు చిత్రం నుంచి మెగాస్టార్ చిరంజీవి తన సినీ జీవితానికి పునాది వేసుకుని మా అందరి హృదయాలలో వాల్తేరు వీరయ్యగా నిలిచారని, సినీ ప్రపంచంలో కష్టపడి పైకి వచ్చి ప్రజల హదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. మాజీ సర్పంచ్ తాతీలు మాట్లాడుతూ చిరంజీవి స్ఫూర్తితో మొదటిసారిగా 1989లో రక్త దానం చేయడం ప్రారంభించి ఇప్పటివరకు 89వ సారి రక్తదానం చేయడంతోపాటు నేను నా స్నేహితులు కలిసి సుమారు 650 మందికి రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు భోగిరెడ్డి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ' అమ్మ కోసం ఒక మొక్క' కార్యక్రమం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ఉపాధి హామీ పథకంలో పలుచోట్ల అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు గంజ సూరిబాబు మొక్కలను నాటారు. పి. మల్లవరంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రెడ్డి రాము, మోకన మణి, పి.మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, వాకపల్లి చిరంజీవి, హేమలత పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) అభివృద్ధి కమిటీని కలెక్టర్ షాన్‌మోహన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, కమిటీ సభ్యులుగా ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కన్వీనర్‌గా ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ అమలను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా టిడిపి అర్బన్ మహిళా కార్యదర్శి బొండల రామలక్ష్మి, టిడిపి నాయకులు ఎం.దుర్గా కరుణప్రసాద్, డి.చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఎంపిడిఒ డి.శ్రీలలితలను నియమించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వార్షిక మరమ్మతు పనులు చేపట్టేందుకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి ప్రమోద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనపాపేట, కొమరగిరి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కోనపాపపేట, శ్రీరాంపురం, రావివారిపాడు, ముమ్మురవారిపాడు, రమణక్కపేట, కొమరగిరి, గోర్స, కుతుకుడుమిల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ హరీష్

పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలను గురువారం ఎంపీ హరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాఠశాల్లో ఉన్న సమస్యలు ముఖ్యంగా ఆడిటోరియం డైనింగ్ హాల్ ఆవశ్యకతను ఎంపీ హరీష్‌కు వివరించారు. సమస్యలను విన్న ఎంపీ హరీష్ మొదటిగా ఆడిటోరియం డైనింగ్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి దశలవారీగా పాఠశాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టే తొలిసారిగా పాఠశాలకు వచ్చిన ఎంపీ హరీష్‌ను హెచ్ఎం ఎల్.రాణి ఆధ్వర్యంలో పీడీ గొలకోటి ఫణీంద్ర కుమార్ ఉపాధ్యాయులు సత్కరించారు. ఆయన వెంట సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్తిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు, మాజీ సర్పంచ్ గుత్తాల సుభాష్ చంద్రరావు, నాయకులు గొలకోటి సత్తి రాజు, రవణం మధు, ఉపాధ్యాయులు ఉన్నారు.

చెముడులంకలో 'ప్లాంటేషన్ ఫర్ మదర్'

ప్రజాశక్తి-ఆలమూరు

తల్లి పేరు మీద ఫలాలు అందించే మొక్కను నాటడం ఒక అద్భుత కార్యక్రమం అని ఆలమూరు మాజీ డిసి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం పేర్కొన్నారు. మండలంలోని చెముడులంకలో ఆయన ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల పేరుమీద మొక్కలు నాటి జాతికి అంకితం చేయాలని సూచించారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గణేష్, విహెచ్ఎలు లావణ్య, ఎఎన్ఎం మంగాదేవి, సొసైటీ సిఇఒ ఎన్.రాజు, టిడిపి నేతలు కొత్తపల్లి రాంబాబు, గుండుమల్ల రాంబాబు, సిరంగుల సతీష్, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న మాజీ డిసి అధ్యక్షులు వెంకటరత్నం

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం


సాయం అందజేస్తున్న గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు

ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుడి తల్లిదండ్రులకు చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయం అందించారు. వివరాల ఇవి.. మండలంలోని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని స్థానిక రాంజీ నగర్‌కు చెందిన కొండ్రు రవి కుమార్(35) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు మృతితో కన్నీటి పర్యతమవుతున్న తల్లిదండ్రులను గురువారరి 2003-2004 పదో తరగతి పేరూరు గురుకుల పాఠశాల బ్యాచ్ విద్యార్థులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సుమారు రూ.25 వేలను మతుని తల్లిదండ్రులు తాతా రావు, ధనలక్ష్మిలకు జర్నలిస్ట్ కాశి సత్యనారాయణ మూర్తి చేతులు మీదుగా అందజేశారు. స్నేహితుడి తల్లిదండ్రులు ఆర్థిక అవసరాల నిమిత్తం సాయం అందించినట్లు దడాల శర్మ జగన్నాథ రాజు, దిలీప్ కుమార్ పేర్కొన్నారు. మిత్రుని కుటుంబం పట్ల స్నేహితులు చూపుతున్న ఆదరణను పలువురు అభినందించారు.

అనారోగ్యంతో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జి.సూర్యనారాయణ(ఫైల్)

ముమ్మిడివరం నగర పంచాయతీ గొల్లల వీధి సచివాలయం విఆర్ఒ(గ్రామ రెవెన్యూ అధికారి)గా పని చేస్తున్న జి. సూర్యనారాయణ(61) గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం మృతి చెందారు. సూర్యనారాయణకు భార్య సూర్యవతి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు విఆర్ఒ సూర్యనారాయణ మృత దేహాన్ని సందర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నల్లూరులో మృతుల కుటుంబ సభ్యులు పరామర్శిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ళ

మృతుల కుటుంబాలకు ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను గురువారం మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. కపిలేశ్వరపురం మండలంలోని నల్లూరు గ్రామంలో గుత్తుల పెంటయ్య, గుత్తుల జానకి రామయ్య కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు .అలాగే రాయవరం మండలంలోని రాయవరం గ్రామంలో సిరికి వెంకట్రావు, బొడ్డు మల్లికార్జునరావు, కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంఎల్ఎ వెంట ఉండవిల్లి రాంబాబు, చల్లా సత్యనారాయణ, మల్లిపాల గోవిందు, కందికూరి గంగరాజు, ఐ.అరుణ్ కుమార్, కేతా శ్రీను తదితరులు, ఉన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ

ఎఫ్.డి.ఐ.ఎ. 1/23 ఇన్
ఒ.ఎస్. 876/2020

బిట్వీన్:
బాదం క్రిష్ణమోహన్ -పిటీషనర్/వాది
మరియు
గింజాల సూరిబాబు -రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్/ ప్రతివాది:
గింజాల సూరిబాబు, S/o. వెంకన్న, వయస్సు 49 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-2-40, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-08-2024వ తేదీన పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.వి. 30-08-2024 సం॥రం తేదీని ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా: 30-08-2024

వి.వి.నగేష్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9440318115

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PEDDAPURAM
I.P.No. 7 of 2024

Between:
Savalarapu Krishna ...*Petitioner*
AND
Chodavarapu Anil Kumar and others ...*Respondents*

Respondents:

R1: Chodavarapu Anilkumar, S/o Srinivasarao Srinivas, Aged 32 years, Private employment (Kakinada), D.No.6-2621, Sal Centre, Katravulapalli, Jaggampeta Mandalam Peddapuram J.C.J.

R2: Tottulla Ramana S/o Burayya, aged 40 years, Business, Ramalayam Veedhi, Neeladriraopeta, Gandepalli Mandal, Peddapuram JCJ

R3: Thota Sathibabu S/o Musili, aged 45 years, Business, Munasabugari Veedhi, Settibalijapeta, Gollaprolu, Gollaprolu Mandal, Tuni JCJ

R4: Sunkara Simhadri S/o Seetha Rammayya, aged 48 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R5: Thota Nallababu @ Subbarao S/o Venkata Rao, aged 49 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R6: Sedagam Venkata Lakshmi W/o Raju, aged 39 years, Property, aged 48 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R7: Thota Lachababu S/o Vishnu, aged 45 years, Business, Ramalaskhmi Home needs, Ramalayam Veedhi, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R8: Ravu Sattibabu S/o Dasu, 44 years, Business, D.No. 2-22, Kothapeta Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R9: Rela Nagu W/o Ravana, aged 46 years, Property, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R10: Rela Ravana S/o Paparao, aged 50 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R11: Savalarapu Apparao S/o Applalaraju, aged 47 years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ

R12: M/s Veritas Finance Private Limited, SKCL Central Square 1, South Wing, 1st Floor, Unit # C28-C 35, Cipet Road, Thiruvika Industrial Estate, Gindy, Chennai-600032 represented by its Authorized Signatory Mr. Arul Selvam

R13: The Official Receiver, District Court, Rajahmahendravaram

Whereas the above named Petitioner filed the above Petition to declare him as an insolvent under Section 10 of Provincial Insolvency Act, the Hon'ble Court ordered notice calling for objections if any from you and others, and if anybody has objections you are hereby called upon to appear yourself or through your advocate before the Hon'ble Senior Civil Judge Court, Peddapuram **on 10-09-2024 at 10.30 A.M** and submit the objections, Else the petition will decided as if there are no objections

ADVOCATE FOR PETITIONER
VARANASI VEERABHADRA RAO
Advocate, Peddapuram
Mobile: 9059038580